లింగయ్యగౌడ్ ఫ్లెక్సీ వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్

లింగయ్యగౌడ్ జీవితం నేటి తరానికి ఆదర్శం

● ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్

బొడ్రాయిబజార్, ఫిబ్రవరి 21 : తన జీవితమంతా వృత్తికి అంకితం చేసి ఎందరో విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దిన శేషగాని లింగయ్యగౌడ్ జీవితం నేటి తరానికి ఆదర్శమని ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్ అన్నారు. ఇటీవల మృతి చెందిన విశ్రాంత హెచ్ఎం శేషగాని లింగయ్యగౌడ్ సంస్మరణ సభలో ఆయన పాల్గొని లింగయ్యగౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించి మాట్లాడారు. లింగయ్య 36 ఏండ్ల పాటు ఉపాధ్యాయుడిగా, ప్రధానోపాధ్యాయులుగా విశేషమైన సేవలు అందించినట్లు ఈ సందర్భంగా గుర్తు చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ జీడి భిక్షం, మున్సిపల్ మాజీ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, ట్రస్మా నాయకులు కొంపెల్లి దశరథ, దేశగాని శ్రీనివాస్‌గౌడ్, కల్లెపల్లి దశరథ మహేశ్వరి, కుమారుడు శేషగాని శ్రీనివాస్‌గౌడ్, సుధాకర్‌గౌడ్, మనోహర్‌గౌడ్, నరేశ్‌గౌడ్, సురేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

సత్ప్రవర్తనే ఉన్నత శిఖరాలకు మార్గం

● డీఐఈఓ కృష్ణయ్య

వీడ్కోలు సమావేశంలో మాట్లాడుతున్న ఇంటర్మీడియట్ అధికారి కృష్ణయ్య

సూర్యాపేట అర్బన్, ఫిబ్రవరి 21 : విద్యార్థుల సత్ప్రవర్తనే వారు భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలకు చేరేందుకు మార్గం అవుతుందని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి జానపాటి కృష్ణయ్య అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ సెంకడియర్ విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు రానున్న ఇంటర్మీడియట్ పరీక్షలో నూరు శాతం ఫలితాలు సాధించి కళాశాలకు మంచి గుర్తింపు తీసుకు రావాలని కోరారు. కళాశాల ప్రిన్సిపాల్ పి.యాదయ్య మాట్లాడుతూ.. క్రమశిక్షణతో ఉండి ఉత్తమ పౌరులుగా దేశానికి, రాష్ట్రానికి, గ్రామానికి గుర్తింపు తీసుకురావాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ తాహేర్ పాషా, అధ్యాపకులు సైదులు, కవిత, లింగం, నిరంజన్, శ్రీనివాస్, నవీన్, లలిత, కృష్ణ పాల్గొన్నారు.

నేటి ఇఫ్టూ జిల్లా మహాసభను విజయవంతం చేయాలి

● ఇఫ్టూ జిల్లా నాయకుడు రమేశ్

మహాసభల కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఇఫ్టూ నాయకులు

బొడ్రాయిబజార్, ఫిబ్రవరి 21 : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో గురువారం జరిగే ఇఫ్టూ జిల్లా ప్రథమ మహాసభను విజయవంతం చేయాలని సంఘం జిల్లా నాయకుడు వీరబోయిన రమేశ్ పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని కార్మికులతో కలిసి మహాసభల కరపత్రాలు ఆవిష్కరించి మాట్లాడారు. పాలక వర్గాలు అవలంభిస్తున్న రాజకీయ, ఆర్థిక విధానాలతో కార్మికవర్గం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. సమస్యలు పరిష్కరించాలని ప్రజలు ఉద్యమాలు చేస్తుంటే ఉద్యమాలను పక్కదారి పట్టించడం కోసం రామ ప్రతిష్ఠ కార్యక్రమం, పొరుగు దేశాలతో సరిహద్దు రెచ్చగొట్టడం అనవాయితీగా మారిందన్నారు. నేడు కొత్త బస్టాండ్ నుంచి పబ్లిక్ క్లబ్ వరకు జరిగే ప్రదర్శన, మహాసభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్, సత్యనారాయణ, రవి, రమేశ్, వెంకన్న పాల్గొన్నారు.



అస్మిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న సీపీఎం నాయకులు

అస్మిత మరణంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

● సీపీఎం నాయకులు

మోతె, ఫిబ్రవరి 21 : సంక్షేమ బాలికల గురుకుల హాస్టల్ విద్యార్థిని ఇరుగు అస్మిత మరణంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మట్టిపల్లి సైదులు అన్నారు. బుధవారం మండల పరిధిలోని బుర్కచర్ల గ్రామంలో అస్మిత కుటుంబ సభ్యులను పరామర్శించి మాట్లాడారు. విద్యార్థినులు వైష్ణవి, అస్మిత మరణాలపై సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పందించకపోవడం విచారకరమన్నారు. గురుకుల పాఠశాలలో విద్యార్థినుల మరణాలపై సమగ్ర విచారణ జరిపి వారి కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. మరణించిన విద్యార్థినుల కుటుంబాలకు కోటి ఎక్స్‌గ్రేసియా చెల్లించి, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. నాయకులు ములుకూరి గోపాల్ రెడ్డి, సత్యనారాయణ, కొండ రాములు, నాగమ్లయ్య, నీలమ్మ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ పోయినది

కర్నాటి కవిత, W/o. పాపిరెడ్డి, (V) (M) పెద్దవూర, నల్లగొండ జిల్లా, నివాసికి చెందిన లింకు డాక్యుమెంట్ (No.732/2010) అంగడిపేట X రోడ్ నుండి, పెద్దవూరకు ఆటోలో ప్రయాణిస్తుండగా పోయినది దొరికిన వారు సంప్ర||9542144585.

WANTED

★హైదరాబాద్‌లో అర్జెంటుగా కొండాపూర్‌కి సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. మంచి జీతం, భోజనం, వసతి కలదు. సంప్ర: 9392663777, 9246663777, 9290003999.
NT-313897-All

NLG-
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | హుజూర్ : 9182777638

నోడల్ అధికారులు నిబద్ధతతో పనిచేయాలి

● కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

నోడల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

సూర్యాపేట, ఫిబ్రవరి 21 : పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో నోడల్ అధికారుల పాత్ర కీలకం కావునా వారు నిబద్ధతతో పని చేస్తే మంచి ఫలితాలు వస్తాయని కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నోడల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు. నోడల్ అధికారులు వారికి కేటాయించిన విధులు, బాధ్యతలను ఎన్నికల నిబంధనల ప్రకారం నిర్వహించాలని సూచించారు. 18 మంది జిల్లా అధికారులకు నోడల్ అధికారులుగా బాధ్యతలు అప్పగించడం జరిగిందని తెలిపారు. సీనియర్ సిటిజన్స్, దివ్యాంగ ఓటర్లు, హోమ్ ఓటింగ్ విధానంపై బాగా ప్రచారం చేయాలన్నారు. ఓటు ప్రాధాన్యత, ఓటు హక్కుపై స్వీప్ కార్యక్రమం ద్వారా ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు. ఎన్నికల నియమావళి అమలు సీ-విజిల్, ఫిర్యాదుల స్వీకరణ, పోస్టల్ బ్యాలెట్, పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు వంటి అంశాలపై దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నాగేశ్వర్‌రావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

దోపిడీకి పాల్పడ్డ వ్యక్తికి ఏడాది జైలు

సూర్యాపేట లీగల్, ఫిబ్రవరి 21 : దోపిడీకి పాల్పడ్డ వ్యక్తికి న్యాయస్థానం ఏడాది జైలు శిక్ష విధించింది. కేసు వివరాలు.. సూర్యాపేటకు చెందిన బొల్లు సుధాకర్ 24 అక్టోబర్,2023న పట్టణంలోని నవ్య థియోటర్ నుంచి మార్కెట్‌కు వెళ్తున్నాడు. సాయంత్రం 8 గంటల ప్రాంతంలో గంపల శ్యామ్ అనే వ్యక్తి తాగిన మైకంలో సుధాకర్‌కు ఎదురెళ్లి గొడపడి రూ.వెయ్యి లాక్కున్నాడు. ఈ విషయమై బాధితుడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎస్ఐ ఎస్‌కే యాకూబ్ అభియోగ పత్రం దాఖలు చేశారు.

విచారణలో దోషిగా తేలడంతో సూర్యాపేట ప్రధాన ప్రథమశ్రేణి న్యాయమూర్తి ఏడాది జైలు శిక్ష విధిస్తూ బుధవారం తీర్పు వెలువరించారు.

సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ రాహుల్ హెగ్డే

గంజాయి విక్రేత అరెస్ట్

● ఎన్‌డీపీఎస్ యాక్ట్ కింద కేసు నమోదు

సూర్యాపేట సిటీ, ఫిబ్రవరి 21 : మేళ్లచెరువు పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ విద్యార్థికి గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు ఎస్పీ రాహుల్ హెగ్డే తెలిపారు. 120 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకోవడంతో పాటు విక్రేతతో పాటు విద్యార్థిపై కూడా ఎన్‌డీపీఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేసినట్లు చెప్పారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేసు వివరాలు వెల్లడించారు. మేళ్లచెరువు పోలీస్‌స్టేషన్ పరిధిలో సిబ్బంది రేపూరు రోడ్డు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఓ విద్యార్థి వద్ద గంజాయి లభించింది. విచారించి జగ్గయ్యపేటకు చెందిన బొజ్జగాని రోహిత్ అనే యువకుడిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. జిల్లాలో గంజాయి విక్రేతలు, వినియోగదారుల పూర్తి సమాచారం ఉన్నదని అందరిపై నిఘా కొనసాగుతుందని ఎస్పీ తెలిపారు. విద్యార్థులు, యువత గంజాయి మత్తుకు బానిసలు కావొద్దని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థుల, పిల్లల అలవాట్లను గమనించాలన్నారు. కార్యక్రమంలో కోదాడ పట్టణ ఇన్‌స్పెక్టర్ రాము, మేళ్లచెరువు ఎస్ఐ పరమేశ్ పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

● ఎంపీపీ పద్మాసైదేశ్వర్‌రావు

కబడ్డీ పోటీలను ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎంపీపీ పద్మాసైదేశ్వర్‌రావు

మేళ్లచెర్వు, ఫిబ్రవరి 21 : క్రీడలతో మానసిక ఉల్లాసం చేకూరుతుందని ఎంపీపీ కొట్టె పద్మాసైదేశ్వర్‌రావు అన్నారు. మండలంలోని కందిబండ గ్రామంలో చెన్నకేశవస్వామి కల్యాణోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో భాగంగా బుధవారం ఎద్దుల పందేలను ఆమె ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గాయం గోపిరెడ్డి, ఎంపీటీసీ పుష్ప కృష్ణారెడ్డి, దేవాలయ చైర్మన్ పొనగండ్ల రామిరెడ్డి, నాయకులు భాస్కర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, వీరారెడ్డి పాల్గొన్నారు.

పట్టభద్రుల ఓటు నమోదుకు మార్చి 14 వరకు గడువు

● ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి

రాజకీయ పార్టీల సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి

హుజూర్‌నగర్, ఫిబ్రవరి 21 : పట్టభద్రులు మార్చి 14వ తేదీ వరకు ఓటు నమోదు చేసుకోవచ్చని ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆర్డీఓ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు. పట్టభద్రుల ఓటు నమోదుకు ప్రభుత్వం మార్చి 14 వరకు గడువు పెంచిందని తెలిపారు. పట్టభద్రులు 1 నవంబర్,2020 నాటికి డిగ్రీ పూర్తి చేసిన వారు స్థిర నివాసం ఉన్నచోటనే ఓటు పొందేందుకు అర్హులని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఏఓ నారాయణ, తాసీల్దార్ నాగార్జునరెడ్డి, ఎన్నికల డీటీ కమలాకర్, సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ప్రజా వైద్యశాల ఏర్పాటు చేయాలని ఆర్డీఓకు వినతి

మఠంపల్లి : మండలంలోని పెదవీడు రెవెన్యూ పరిధిలో ఐదెకరాల భూమి కేటాయించి పరిశ్రమ సహకారంతో ప్రజా వైద్యశాల ఏర్పాటు చేయాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులు ఆర్డీఓ జగదీశ్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు సాముల శివారెడ్డి, గంగసాని ఎల్లారెడ్డి, కరీం, కిశోర్, ఆదినారాయణరెడ్డి, శ్రీనివాస్, రవి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

24న ఫణిగిరి గట్టు సీతారాముల కల్యాణం

ముస్తాబైన సీతారామచంద్రస్వామి ఆలయం

హుజూర్‌నగర్, ఫిబ్రవరి 21 : హుజూర్‌నగర్ పట్టణ పరిధిలోని వేణుగోపాల ఫణిగిరి సీతారామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాలకు ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ నెల 22 నుంచి 28 వరకు అత్యంత వైభవంగా ఉత్సవాలు జరుగనున్నాయి. బ్రహోత్సవాల్లో ప్రధాన ఘట్టం స్వామి వారి కల్యాణం 24వ తేదీ తెల్లవారుజామున జరుగనున్నది. స్వామి కల్యాణ మహోత్సవానికి రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి హాజరు కానున్నారు. ఆలయం వద్ద 25వ తేదీన రాష్ట్ర స్థాయి ఎద్దుల పందేలను, అన్నదానం, గుట్ట వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు, రామాలయ ప్రచార పరిషత్ వారిచే హరికథా గానం, సంగీత కచేరి, తిరుమల తిరుపతి దేవస్థానం వారిచే సంకీర్తనలు, కూచిపూడి నృత్యాలు, సాయిబాబా భక్త మండలి వారిచే భజనలు, విష్ణు సహస్ర పారాయణ స్తోత్రముల గానం ఏర్పాటు చేశారు. బ్రహోత్సవాలకు వేలాదిగా తరలి వచ్చే భక్తులకు అసౌకర్యాలు కలుగకుండా వాహనాల పార్కింగ్, క్యూ లైన్లు, తాగునీటి వసతి, పోలీస్ బందోబస్తు, గుట్టు వద్దకు ప్రత్యేక ఆర్టీసీ బస్సులను కోదాడ డిపో వారు నడుపనున్నట్లు ఆలయ ఈఓ కొండారెడ్డి తెలిపారు.

విద్యార్థుల అల్పాహారానికి లయన్స్ క్లబ్ చేయూత

పెంచికల్‌దిన్నె జడ్పీహెస్ఎస్‌లో పదో తరగతి విద్యార్థులకు అల్పాహారం అందజేస్తున్న నేరేడుచర్ల లయన్స్ క్లబ్ నాయకులు

నేరేడుచర్ల, ఫిబ్రవరి 21 : మండలంలోని పెంచికల్‌దిన్నె, సోమారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దాతలు రాచకొండ శబరీనాథ్, పోలగోని సీతారాములు సహకారంతో అల్పాహార పథకాన్ని బుధవారం ప్రారంభించి అందజేసినట్లు క్లబ్ ప్రెసిడెంట్ చల్లా ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో నేరేడుచర్ల, గరిడేపల్లి, పాలకవీడు మండలాల్లో 18 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉదయం, సాయంత్రం అల్పాహారం అందజేస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో హెచ్ఎం ఎల్.శ్రీను, ఆర్.శ్రీనివాస్, క్లబ్ నాయకులు సత్యనారాయణరెడ్డి, రామస్వామి, రంగారెడ్డి పాల్గొన్నారు.

గద్దెలెక్కిన గాజుల మల్కాపురం సమ్మక్క-సారలమ్మ

సమ్మక్క-సారలమ్మకు మొక్కులు చెల్లిస్తున్న భక్తులు

పెన్‌పహాడ్, ఫిబ్రవరి 21 : మండలంలోని గాజులమల్కాపురంలో సమ్మక్క-సారలమ్మ జాతర బుధవారం అంగరంగా వైభవంగా ప్రారంభమైంది. పూజారి కృష్ణంరాజు ఇంటి వద్ద నుంచి కుంకుమ బరిణెను భజనలు, కోలాటాలు, బ్యాండ్ మేళాల నడుమ ఊరేగింపుగా తీసుకువచ్చి గ్రామ శివారులో సమ్మక్క-సారలమ్మ ప్రతిమల గద్దెపై ప్రతిష్ఠించడంతో జాతర ప్రారంభమైంది. భక్తులు ఇంటికో బోనం, పసుపు కుంకుమ, గాజులు, యాటలు, కోళ్లు, బంగారం (బెల్లం) సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఆలయ కమిటీ చైర్మన్ నాతాల వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్ బండి రామకృష్ణారెడ్డి, జాతర నిర్వాహకుల ఆధ్వర్యంలో అన్ని సౌకర్యాలు కల్పించారు.

పెనుగొండ వాసవీ శాంతిదామంలో పేటవాసులకు సన్మానం

ఈగా దయాకర్ గుప్తా దంపతులను సన్మానిస్తున్న ట్రస్ట్ నిర్వాహకులు

బొడ్రాయిబజార్, ఫిబ్రవరి 21 : జిల్లాలో పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన వాసవీ మాత సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఈగ దయాకర్ గుప్తా విజయలక్ష్మి దంపతులను ఆంధ్రప్రదేశ్‌లోని సత్యసాయి జిల్లా పెనుగొండలోని అఖిల భారత వాసవీ మాత మందిర ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పెనుగొండ వాసవీ మాత ఆలయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల్లోని 75 దేవాలయాల నుంచి తీసుకొచ్చిన వాసవీ మాత ఉత్సవ విగ్రహాలకు ఒకే వేదికపై వేద పండితులు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించిన సందర్భంగా తమను సన్మానించినట్లు తెలిపారు.

మట్టపల్లి నృసింహుడి నిత్య కల్యాణం

మఠంపల్లి, ఫిబ్రవరి 21 : మండలంలోని మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి నిత్య కల్యాణాన్ని అర్చకులు బుధవారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ముందుగా స్వామి అమ్మవార్లకు పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి పట్టు వస్త్రాలతో అలంకరించి కల్యాణ మండపంలో శాస్త్రోక్తంగా కల్యాణ తంతు నిర్వహించారు. అనంతరం ఆలయ పుర వీధుల్లో గరుఢ వాహనంపై ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, ఈఓ నవీన్, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

విశ్రాంత అధ్యాపకుడు కృష్ణయ్య మృతి పట్ల సంతాపం

నేరేడుచర్ల, ఫిబ్రవరి 21 : నేరేడుచర్ల పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు, కేఎన్ఎం కళాశాల విశ్రాంత అధ్యాపకుడు పానుగంటి కృష్ణయ్య అనారోగ్యంతో మంగళవారం మృతిచెందారు. భౌతికకాయాన్ని పెంచికల్‌దిన్నె గ్రామంలో గురువారం జర్నలిస్ట్ సంఘాల నాయకులు సందర్శించి సంతాపం వ్యక్తం చేశారు. సంతాపం తెలిపిన వారిలో జర్నలిస్ట్ సంఘాల నాయకులు చలసాని శ్రీనివాస్‌రావు, కోలా నాగేశ్వర్ రావు, బంటు కృష్ణ , దొంతిరెడ్డి కరుణాకర్ రెడ్డి, టీఎన్ స్వామి, గోపాలకృష్ణ, రాజు పాల్గొన్నారు.

చౌటప్పల్లి వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

బ్రహ్మోత్సవాలను ప్రారంభిస్తున్న అర్చకులు

మఠంపల్లి, ఫిబ్రవరి 21 : మండలంలోని చౌటపల్లి గ్రామంలో గల వేణుగోపాలస్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలు బుధవారం శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. విశ్వక్సేన పూజ, అంకురార్పణ, దీక్షా వస్త్రం, లఘు హోమం, ధ్వజారోహణం, బలిహరణం పూజా కార్యక్రమాలను అర్చకులు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ ఎంపీ లక్ష్మణ్‌రావు, ఉత్సవ కమిటీ చైర్మన్ సింగారపు సైదులు, కమిటీ సభ్యులు కంచాల వీరారెడ్డి, ఉట్టిపల్లి సైదులు, పుట్టపాకుల మల్లీశ్వరి, ఐతగోని శివయ్య, నరగిరినాథుని రామకృష్ణమాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఆంగ్లంపై పట్టు సాధించేలా చూడాలి

● కాల్వపల్లి గ్రామ ప్రత్యేకాధికారి కుర్మయ్య

తరగతి గదిని పరిశీలిస్తున్న గ్రామ ప్రత్యేకాధికారి కుర్మయ్య

గరిడేపల్లి, ఫిబ్రవరి 21 : విద్యార్థులు ఆంగ్ల భాషపై పట్టు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని గ్రామ ప్రత్యేకాధికారి జి.కుర్మయ్య అన్నారు. మండలంలోని కాల్వపల్లి గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను బుధవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. ఆయన వెంట గ్రామ కార్యదర్శి సీహెచ్.భిక్షం, పాఠశాల హెచ్ఎం సీహెచ్.రత్తయ్య, ఉపాధ్యాయురాలు మద్ది సుజాత ఉన్నారు.

మోదీ సర్కారులో ప్రజాస్వామ్యం ఖూనీ

● సీపీఐ జిల్లా నాయకుడు ధనుంజయనాయుడు

పాలకవీడు, ఫిబ్రవరి 21 : ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడంలో ప్రధాని మోదీ సిద్ధహస్తుడు అని సీపీఐ జిల్లా నాయకుడు ధనుంజయనాయుడు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. చండీఘడ్ మేయర్ ఎన్నికలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకమైనదని, ఈ తీర్పు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి, ప్రధాని మోదీకి చెంపపెట్టువంటిందన్నారు. ఈడీ, సీబీఐ, ఇన్‌కంట్యాక్స్ వంటి సంస్థలను వినియోగించుకుంటూ రాష్ట్రాల్లో ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలను పడగొడుతున్నదని దుయ్యబట్టారు. మహారాష్ట్రలో మహా వికాస అఘాడీ ప్రభుత్వాన్ని పడగొట్టడం, జార్ఖండ్‌లో మాజీ ముఖ్యమంత్రి శిబూ సోరెన్‌ను కేసులతో వేధించడమే అందుకు ఉదాహరణ అన్నారు. అయోధ్య రామాలయాన్ని అడ్డం పెట్టుకుని బీజేపీ సార్వత్రిక ఎన్నికల్లో ముందుకు వస్తుందని ప్రజలందరూ గమనించాలని పేర్కొన్నారు. సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి ముళ్ల జానయ్య పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

నూతనకల్, ఫిబ్రవరి 21 : మండల పరిధిలోని తాళ్లసింగారం గ్రామానికి చెందిన చౌవగాని పుల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. కుటుంబ సభ్యులను బుధవారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల నాయకుడు పన్నాల సైదిరెడ్డి పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో రాములు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

మునగాల, ఫిబ్రవరి 21 : మునగాల సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా గురువారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు ఏఈ వికాస్ బుధవారం తెలిపారు. మునగాల, బరాఖత్‌గూడెం, నారాయణగూడెం, తాడ్వాయి గ్రామాల్లో మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ ప్రసారంలో అంతరాయం ఏర్పడనున్నట్లు వెల్లడించారు.

రేపటి నుంచి పానుగోడు వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు

గరిడేపల్లి, ఫిబ్రవరి 21 : మండలంలోని పానుగోడు గ్రామంలో గల రుక్మిణీ, సత్యభామ సమేత వేణుగోపాలస్వామి కల్యాణ బ్రహోత్సవాలు ఈ నెల 23, 24 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు దేవాలయ మేనేజర్ కొంకపాక మత్యుంజయశాస్త్రి బుధవారం తెలిపారు. 24న ఉదయం 11 గంటలకు ఎడుర్కోళ్లు, స్వామి శాంతి కల్యాణం నిర్వహించనున్నట్లు తెలిపారు.

'పరిశుభ్రతతోనే ఆరోగ్యం'

పెన్‌పహాడ్, ఫిబ్రవరి 21 : పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండొచ్చని డాక్టర్ పార్వతీ, ఎంఈఓ నకిరేకంటి రవి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలోని 8, 9, 10వ తరగతి విద్యార్థులకు ఎనీమియా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా ఆర్బీస్కే ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం బ్రాంచ్-1** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **ఏపూరి వేంకటరమణ,** S/o: **మల్లయ్య, వయస్సు :** 34 సం||లు, **వృత్తి :** కూలి, **నివాసం :** ఇ.నె. 3-36, యస్.సీ.కాలనీ, బొడబండ్లగూడెం గ్రామం, మోతె మండలం, సూర్యాపేట జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నాక్షయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : జిల్లా రిజిస్ట్రార్ నల్లగొండ, సబ్ రిజిస్ట్రార్